మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 114 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## నేడు అసెంబ్లీలో బడ్జెట్ పద్దు

### - ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క



హైదరాబాద్, (ప్రజామంటలు): తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ మిగతా 7లో..

# కేంద్రం వివక్షపై అసెంబ్లీలో నిరసన తీర్మానం

- తెలంగాణ బిడ్డలం ఏకమవుతాం .. కేంద్రం మెడలు వంచుదాం
- కేంద్ర వైఖరికి నిరసనగా నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిద్దాం
- కేంద్రం తెలంగాణ హక్కులకు భంగం కలిగించింది
- నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసింది
- బీజేపీతో బీఆర్ఎస్ పదేళ్లు అంటకాగి రాష్ట్రానికి అన్యాయం చేశారు
- అసెంబ్లీలో ధ్వజమెత్తిన సీఎం రేవంత్ రెడ్డి
- తీర్మానం వేళ.. భాజపా వాకౌట్

## బడ్జెట్‌ను సవరించి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులు కేటాయించాలి

హైదరాబాద్, (ప్రజా మంటలు): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తామను ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎలోర్ లీడర్ గా మిగతా 7లో..

## కేసీఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష సిద్ధం

### - కేటీఆర్,హరీశ్ ప్రశ్నకు రేవంత్‌రెడ్డి సమాధానం



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు మిగతా 7లో..

### పొలిట్రిక్స్

చేయకుంటే ఎద్దేవా
చేస్తేనేమో విమర్శ ,
రాష్ట్ర 'సర్కారు' పై
ప్రతిపక్షాల లావా !

పడిలేచిన కెరటంలా
గులాబి 'బాస్' గురి
రానున్న పురపాలక
ఎన్నికలకిదేనా నగారి? !

-న్యాలకంటి నారాయణ
9346200066

## పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

- ప్రైవేటు బిల్లును ఎత్తే యోచనలో కాంగ్రెస్
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్
- 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందంతో చర్చ
- ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ చేపడతామన్న రైతు నేతలు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఇండియా కూటమి తరఫున కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్‌ను 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం బుధవారం కలిసింది. ఈ సందర్భంగా పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. తమ చిరకాల డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా మిగతా 7లో..

## నిధులు సాధించేందుకు సీఎం ఢిల్లీలో దీక్ష చేయాలి

### - కేటీఆర్,హరీశ్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ జరిగింది ఈ చర్చలో భాగంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయిబీబీఆర్ఎస్ తరఫున కేటీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో మిగతా 7లో..

## సింగరేణిని ప్రైవేటీకరించబోం

### -పునర్విభజన చట్టం కింద అనేక హామీలు అమలు చేశాం


### - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

పునర్విభజన చట్టం కింద అనేక హామిాల అమలు

భారాస, కాంగ్రెస్ నేతలు పోటీపడి మరీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, ఓట్ల కోసం తప్ప ప్రజలకు నిధులు ఖర్చు చేయట్లేదని ఆరోపించారు.సంక్షేమ పథకాల కోసం కేంద్రం రూ.6లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని భారాస, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు."పునర్విభజన చట్టం కింద అనేక హామిాలు అమలు చేశాం. రామగుండంలో విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశాం. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారు. గిరిజన వర్సిటీ కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. జీఎస్టీ పరిహారం కింద రూ.7వేల కోట్లు అందజేశాం. జాతీయ రహదారుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే రూ.వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కోసం రూ.700 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం రూ.1,248 కోట్లు కేటాయించింది"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

### ప్రజా నాడి




## కాలక్షేపానికి వెళ్లి.. కానరాని లోకానికి వెళ్లిన కాలేజీ విద్యార్థి




### బొగత జలపాతంలో యువకుడు మృతి

### బొగత వద్ద బోరున విలపించిన స్నేహితులు

భీమదేవరపల్లి / ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై 24 (ప్రజామంటలు) : స్నేహితులతో కలిసి కేరింతలతో జలపాతంలోకి దిగిన యువకుడు మృతి చెందిన సంఘటన ప్రస్తుత ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం వద్ద మంగళ వారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన బొనగాని జస్వంత్ (19) అనే యువకుడు తన తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్, వంశీ, గౌస్ కలిసి బొగతా జలపాతాన్ని సందర్శించడానికి వెళ్లారు. బొగాత అందాలను తిలకించిన అనంతరం స్నేహితులు స్నానం చేసేందుకు జలపాతంలోకి దిగారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జలపాతం వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో జస్వంత్ నీటమునిగి గల్లంతయ్యాడు. సమాచారం తెలిసిన వెంటనే వెంకటాపురం సీఐ బండార్ కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా, యువకుడి మృతదేహం కనిపించింది. ఈ యువకుడు వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువు తున్నట్లు స్నేహితులు తెలిపారు. తోటి మిత్రులతో కలిసివచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నారు.

## శంభు సరిహద్దుల్లో ఉద్రిక్తత - యథాస్థితిని కొనసాగించాలి



- రైతులకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించింది
- అన్నదాత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషిచేయాలి
- డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలి
- సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతులకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గమనించామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపట్టాలని అభిప్రాయపడింది. శంభూ సరిహద్దు పరిస్థితులపై హరియాణా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది."రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు (కేంద్ర ప్రభుత్వం) కొన్ని చర్యలు చేపట్టాలి. లేదంటే వారు దిల్లీకి ఎందుకు రావాలనుకుంటారు? ఇక్కడి నుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే.. కానీ, మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కన్పిస్తోంది. స్థానిక సమస్యలను విస్మరించి మీరు స్వప్రయోజనాల గురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్ కావాలి. అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించట్లేదు?" అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది.రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్ హరియాణా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.రైతుల ఉద్యమం సందర్భంగా హరియాణాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టు (ాబీజూతీవవవ అనీబీతీబి)ను ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండి" అని ధర్మాసనం ఆదేశించింది.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణకు భారీ షాక్

**వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్**



భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు భారీ షాక్ ఇచ్చారని వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ, 48 లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్, బీహార్ మినహా మిగితా ఏ రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఉపాధి హామీలో పనిదినాల ప్రకారం కేటాయింపు లేదని, 2020-21 బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి 61,500 కోట్లు, 2021-22, 2022-23 బడ్జెట్లో రూ. 70 వేల కోట్లు, 2023-24 బడ్జెట్లో 86 వేల కోట్లు కేటాయించిందని అన్నారు. కానీ 2023-24 అయిన ఖర్చు 1,05,000 కోట్లు ఖర్చుతో పోల్చుకుంటే, 19,300 కోట్లు తక్కువ బడ్జెట్ కేటాయింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం మొదటి మూడు నెలలు 5.74 కోట్ల పని దినాలు జరిగాయని, పని దినాల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగటం ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జులై 24 (ప్రజామంటలు): పట్టణంలో తెల్లవారుజామున పారిశుధ్య కార్మికుల హాజరు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్. ఈ సందర్భముగా చైర్పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటామని, పట్టణములో పారిశుధ్య పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా విధులు నిర్వహించాలని కార్మికులకు సూచిం చారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను చైర్పర్స న్ పరిశీలించారు. కార్మికుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. వార్డులో కార్మికుల కొరత లేకుండా చూడాలని కార్మికుల కొరత ఉంటే తెలుపాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ ను ఎలా సేకరిస్తున్నారని మున్సిపల్ కార్మికురాలిని అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ ను వేరువేరుగా మున్సిపల్ కార్మకులు చెత్తను సేకరించి వాహనాల్లో వేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వారి వెంట మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్



మెట్ పెల్లి జులై 24 ( ప్రజామంటలు): రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మెట్ పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని వైద్యులకు సూచించారు. పేషేంట్లకు అందించే ఆహారం నాణ్యమైనది గా ఉందా అని వంట రూమ్ ను తనిఖీ చేసి వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషేంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.



## ధరూర్ లోని డంపింగ్ యార్డు, టి.ఆర్ నగర్ ఎనిమాల్ కేర్ సెంటర్ లను పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల జులై 24 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా ధరూర్ లోని డంపింగ్ యార్డును ఆర్డీఓ మధు సుధన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు. పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు. పొడి చెత్త అనేది ప్లాస్టిక్, గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వెస్ట్ అని దానితో కంపోస్టు గాని, వర్మీ కంపోస్టుగాని తయారు చేయించాలని తెలిపారు. డంపింగ్ యార్డు ను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు. అనంతరం జిల్లాలో వీధి కుక్కల బెడద తగ్గించుటలో భాగంగా టీ.ఆర్ నగర్ జగిత్యాల లో నిర్మించిన ఎనిమల్ కేర్ సెంటర్ను సందర్శించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి బర్త్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి

**కేంద్ర బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సిపిఐ నాయకులు**
**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి తీవ్ర అన్యాయం**
**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్**



భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు): మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను తగలబెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. అలాగే వ్యవసారంగానికి, విద్యా రంగానికి, పరిశ్రమలకు అధిక నిధులు కేటాయించక పోవడం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పైన చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొంగల రామచంద్రారెడ్డి, మంచాల తిరుపతి, ఆదరి రమేష్, సుంచు కుమారస్వామి, సన్నీల్ల రవి చందు తదితరులు పాల్గొన్నారు.


## బదిలీపై వెళ్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిణి తేజస్విని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్



జగిత్యాల జులై 24 (ప్రజామంటలు): పట్టణ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అధికారిణి తేజస్విని మేడం కరీంనగర్ కు బదిలీ పై వెళ్లగా ఇన్ని రోజులు జగిత్యాల మున్సిపాలిటీ లో సేవలు అందించినందున వారిని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కౌన్సిలర్స్ గుగ్గిల హరీష్, చుక్క నవీన్ పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ ను కలిసిన క్రైస్తవ సంఘం ముఖ్యులు

జనగామ జూలై 24 (ప్రజామంటలు):



క్రైస్తవ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ ని జనగామ జిల్లా మాజీ ప్రెసిడెంట్ రెవ. కె మోజుష్ కుమార్, జనగామ జిల్లా ట్రెజరర్ రెవ.కే సంజీవ్ కుమార్, జనగామ మండల ప్రాస్టర్స్ ప్రెసిడెంట్ రెవ. సిహెచ్ ఫాదర్ ప్రభాకర్, మండల సెక్రెటరీ రెవ. సామ్యూల్ కరుణాకర్, జనగామ మండల ట్రెజరర్ రెవ. పాస్టర్ రవికుమార్, యుసిబిసి చర్చి, ఆడిటర్ రాజ్‌కుమార్ ఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనగామ మండలంలోని జిల్లాలోని సమస్యలను వివరించారు. జనగామ జిల్లాకు ఆగస్టు 2న వస్తున్నట్లు దీపక్ జాన్ తెలిపారు.



## మాజీ రెవిన్యూ ఉద్యోగి వహిద్ అక్రమాలపై విచారణ జరపాలని తహశీల్దార్ కు ఫిర్యాదు

మెట్టుపల్లి జూలై 24 (ప్రజామంటలు): మెట్ పల్లి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా దీర్ఘకాలం పనిచేసి రిటైర్ అయిన అబ్దుల్ వహిద్ అక్రమాలపై విచారణ చేపట్టాలని బుధవారం స్థానిక తహశీల్దార్ కు మహ్మద్ సుభాన్ ఖురేషి ఇర్ఫాన్ ఖురేషి లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అబ్దుల్ వహిద్ , మెట్ పల్లి రెవిన్యూ కార్యాలయంలోనే దాదాపు ముప్పై ఏళ్లకు పైగా పనిచేయడం వల్ల భూరికార్డులు మరియు పహానిలపై పట్టు సాధించి, ఇష్టారాజ్యంగా రికార్డుల్ని తారుమారు చేసారని ఆరోపించారు. పట్టణంలోని కొంతమంది భూకబ్జాదారులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కూడా కుమ్మక్కై పహాని మరియు ఆర్వోఆర్ రికార్డుల్లో అక్రమంగా మార్పులు, చేర్పులు చేశారన్నారు. రిటైర్మెంట్ అయిన తరువాత కూడా అదే రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగంలో తాత్కాలిక ఉద్యోగి గా చేరి కూడా అనేక భూమి రికార్డుల్ని, పహాని రికార్డుల్ని తారుమారు చేసిన అబ్దుల్ వహిద్ అక్రమాలపై విచారణ చేపట్టాలని తహశీల్దార్ ను కోరినట్టు వారు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధన పిఆర్టియుకే సాధ్యం

**మందల తిరుపతిరెడ్డి**



వేలేరు జూలై 24 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం రాజన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల సాధన పిఆర్టియుకే సాధ్యమని హనుమకొండ జిల్లా పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి అన్నారు బుధవారం వేలేరు మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులను పి ఆర్ టి యు సభ్యత్వం నమోదులో భాగంగా వేలేరు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో కస్తూర్బా గాంధీ పాఠశాలలోని ఉపాధ్యాయులను పి ఆర్ టి యు సంఘం లో చేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలన్నీ పిఆర్టియు సాధించిందని రాబోయే రోజులలో కూడా సమస్యల సాధనకు సంగం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రొండ్ల భాను ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పతంగి సమ్మయ్య, మండల శాఖ మాజీ అధ్యక్షులు వెన్నం రవీందర్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి, దండ కోమల్ రెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ధర్మసాగర్ మండల శాఖ అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, జాన్ సింగ్, కాజీపేట అధ్యక్షులు మాలకొండ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు బండ రమేష్ అశోక్ మురహరి మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌర్షిట్ రాజన్న, శ్రీదేవి, శ్రీను, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పులుకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం

హనుమకొండ జూలై 24 (ప్రజా మంటలు): జిల్లాలోని దామెర మండలంలోని పులుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వనమోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జుమ్మా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు హరిందర్ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, మురళీధర్, రాధా చారి, దేవసేన, కవిత, రాజేశ్వర్, రాజు, ధంజి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచ ప్రధానోపాధ్యాయులు జమ్మా నాయక్ మాట్లాడుతూ పర్యావరణానికి పరిరక్షణగా తమ వంతు బాధ్యతగా విద్యార్థుల్లో చైతన్య కల్పించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ఎంపిక పరీక్ష కు దరఖాస్తులకు ఆహ్వానం

జనగామ జూలై 24 (ప్రజామంటలు): జవహర్ నవోదయ విద్యాలయ లో 6వ తరగతి ఎంపిక పరీక్ష కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ నేడొక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతికి దరఖాస్తులను వరంగల్ జిల్లా (తెలంగాణ), మామునూర్ లోని జవహర్ నవోదయ విద్యాలయ, పిన్ కోడ్ 506166 చిరునామా కు అందేలా ఆన్ లైన్ ద్వారా పంపించాలన్నారు. విద్యార్థులు 01.05.2013 నుండి 31.07.2015 మధ్య జన్మించి ఉండాలని, 24.07.2024 నుండి 16.09.2024 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని 6వ తరగతి అర్హత పరీక్ష 18.01.2025న నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబిఎస్సి మాధ్యమంలో ఎంసిఈఆర్టి సిలబస్ ఇంగ్లీష్, హిందీ లో 6వ తరగతి నుండి ఇంటర్ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. 5వ తరగతి చదివిన గ్రామీణ విద్యార్థులకు 75%, 25% పట్టణ విద్యార్థులకు రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. అంతేగాక ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్ సి,ఎస్.టి, పిహెచ్. విద్యార్థులు, బాలికల కోసం రిజర్వేషన్లు ఉంటాయన్నారు. 2025-26 విద్యా సంవత్సరం లో అర్హత గల అభ్యర్థులందరూ 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష కొరకు ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ 16.09.2024 గా పేర్కొన్నారు. ఇతర వివరాలు www.jnvwarangal.gov.in వెబ్‌సైట్ ద్వారాగాని, ఈ క్రింది ఆన్‌లైన్ లింక్‌లు/ URL www .navodava.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఇతర వివరాలకు ఫోన్ నం.0870 2556373 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

## ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం 2024 కు నవలల ఆహ్వానం

జనగామ జూలై 24 (ప్రజామంటలు): అరసం వరంగల్ ప్రతి సంవత్సరం ఒక్కో సాహిత్య ప్రక్రియకు ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం చేయుట మీకు తెలిసిందే. 2024 సంవత్సరంకు గాను నవల లకు ప్రదానం చేయుటకు నిర్ణయించనైనది.

**నిబంధనలు:**

1). 2020 జూలై నుండి 2024 జూన్ వరకు ప్రచురించినవై ఉండాలి. 2) మొదటి ముద్రణలు మాత్రమే పంపాలి. 3). నాలుగు ప్రతులు పంపాలి. 4) ప్రతులు చేరవలసిన చివరి తేది 31 ఆగస్టు 2024. 5) అన్ని ప్రాంతాల వారు పంపవచ్చును. 6) ఎంపికైన గ్రంథకర్త కు అక్టోబర్ 2024లో హనుమకొండలో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో రూ.5000/- నగదు, శాలువ, జ్ఞాపిక తో పురస్కారం ప్రదానం చేయనగును.

పుస్తకాలు పంపవలసిన చిరునామా: నిధి, ఇంటి నం. 2 - 4 - 1449 అశోక కాలని , హనమకొండ 506001 (తెలంగాణ) ఫోన్ ,9701000306 రచయితలు సకాలంలో వారి నవలలు పంపవలసినదిగా అరసం వరంగల్ అధ్యక్షులు నిధి,ప్రధాన కార్యదర్శి డా. పల్లేరు వీరస్వామి ప్రకటనలో కోరారు.

## ప్రస్తుత డిజిటల్ యుగంలో నెలకొన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల గోడు**

జనగామ జులై 24 (ప్రజామంటలు): ప్రస్తుత డిజిటల్ యుగంలోను వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం జనగామ కలెక్టరేట్ ప్రాంగణంలో సీనియర్ రిపోర్టర్ పి.జితేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా వర్కింగ్ జర్నలిస్టులకు అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికి పాలకుల నిర్లక్ష్యంతోనే సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ఎప్పుడు పరిష్కారం చేస్తారో..? పాలకులు చెప్పాలని విలేకర్లు ప్రశ్నించారు. మీడియా రంగంలో ఆయా విభాగాల వద్ద ఉన్న తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించకుండా కుంటి సాకులతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి పెట్టుబడి దారుల అడుగులకు మడుగులు వత్తే వారి మాటలను వింటూ కొందరు వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే పని చేయడం దారుణమని అందరికి న్యాయం చేసే విధంగా ఆయా విభాగాల బాధ్యులు పని చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విలేకర్లు బి. అశోక్, జి. కృష్ణ, వీరస్వామి, జి. దాసు, జె. ఉపేందర్, ఇ. ఓంకార్, సిహెచ్. నవీన్ చారి, గుండా రాజ్, జి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## పులుకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం

హనుమకొండ జూలై 24 (ప్రజామంటలు):
జిల్లాలోని దామెర మండలంలోని పులుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వనమోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జుమ్మా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు హరిందర్ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, మురళీధర్, రాధా చారి, దేవసేన, కవిత, రాజేశ్వర్, రాజు, ధంజి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచ ప్రధానోపాధ్యాయులు జమ్మూ నాయక్ మాట్లాడుతూ పర్యావరణానికి పరిరక్షణగా తమ వంతు బాధ్యతగా విద్యార్థుల్లో చైతన్య కల్పించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘనంగా సన్మానం చేసిన మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం



ఇబ్రహీంపట్నం జూలై 24 (ప్రజామంటలు):
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్షకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రాకేష్ మా సర్పంచ్ పదవి కాలంలో మాకు వెన్నంటే ఉండి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పరిపాలన అందించి బదిలీపై వెళ్తున్న కే. రాకేష్ ని, మరియు కొత్తగా వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శిని శాలువా తో సన్మానించిన మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్లు చెక్కిళ్ల దశరథ గౌడ్, సల్వాల గంగాధర్, తాండ్ర వెంకటి, బిజెపి మండల అధ్యక్షుడు బాయ్ లింగారెడ్డి, రాజేష్, గణేష్, సాయి, గంగపుత్ర సంఘ సభ్యులు ప్రెసిడెంట్ పర్రె రమేష్, దగ్గుల అశోక్, దగ్గుల శ్యామ్, దగ్గుల లక్ష్మీనారాయణ, రామగిరి లక్ష్మణ్, నందయ్య, సాయి కిరణ్, నాయకులు మామిడి సురేష్ రెడ్డి, దోమకొండ చిన్న రాజన్న, బొల్లెవైన శంకర్, జంగ విజయ్, యూత్ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివో లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై ఉన్న కేసులు వెంటనే ఎత్తివేయాలి



జనగామ జూలై 24 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కోర్టుకి హాజరైన జనగామ జిల్లా ఉద్యమకారులు, జిల్లా కొరకు పోరాడిన ఉద్యమకారులపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి 8సం,,లుగా కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, ఉద్యమ కారులపై ఉన్న అన్ని కేసులు వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఉద్యమ కారుల పక్షాన ఉడుగుల రమేష్ డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన ఉద్యమకారులు మంగళంపల్లి రాజు, మంతెన మని, తిప్పరపు విజయ్,ఎండి మాజిద్, పిట్టల సురేష్, తీగల సిద్దూ గౌడ్, గడ్డం కృష్ణ, బండి రాకేష్, కర్రె సతీష్, మునిగే నాగరాజు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ



జనగామ జూలై 24 (ప్రజా మంటలు):
జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం ప్రాథమిక పాఠశాల చిక్కులోనిగూడెం విద్యార్థులకు టై, బెల్ట్ బ్యాడ్జ్ లను చీటూరు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దాచారం కృష్ణమూర్తి పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వితరణ కర్త దాచారం కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... చిన్నతనం నుండే ఇతరుల పట్ల గౌరవం, ప్రేమ, కరుణ, జాలి,దయ వంటి గుణాలతో పాటు, సాటి వారికి సహాయం పడే మానవీయ విలువల్ని అలవర్చుకోవాలని కోరారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ డబ్బులు అందరూ సంపాదిస్తారు. కాని అట్టి ధనాన్ని వితరణ చేసే గుణం కొందరికే ఉంటుందని, అలాంటి కోవకు చెందిన వారే దాచారం కృష్ణమూర్తి అని అభివర్ణించారు. వారు గత మూడు సంవత్సరాల కాలంగా సంవత్సరానికి 20,000 వేలు రూపాయల చొప్పున మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు టై బెల్ట్ లు, బూట్లు, నోటు పుస్తకాలు అందిస్తూ మండలంలో జరిగే విద్యా కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరిస్తూ తన దాతృత్వాన్ని, వితరణశీలతను చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గూడెల్లి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# బదిలీలు సహజం జ్ఞాపకాలు పదిలం

జనగామ జూలై 24 (ప్రజామంటలు):
ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, పనిచేసిన కాలంలో విద్యార్థుల మదిలో మన జ్ఞాపకాలు పదిలంగా వుంటాయని అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ యాష్మిన్ సుల్తాన అన్నారు. జనగామ ధర్మక%శీ%చ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు ,ఆహ్వాన అభినందన సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది ,ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన యాష్మిన్ సుల్తాన మాట్లాడుతూ.... చాలా సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బుద్ధులు నేర్పి బదిలీలలో వేరేపాఠశాలలకు వెళ్లిన వారికి అభినందనలు, బదిలీలలో ఈ పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బడిలీలలో వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింహులు, బాల రాజు, మారుతి ప్రసాద్ నీరజ, లింగా రెడ్డి, శ్రీ వేణి, రాములు, భవాని, ఆరిఫ్ లను ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు .అలాగే నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు కరుణ, చంద్రశేఖర్ రావు, రమేష్, లింగం, చంద్రకళ, నిర్మల, లలిత, విజయ్ కుమార్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపతి, నరేందర్, శేషుకుమార్, లక్ష్మి, ఉమాదేవి, తహెరా జహాన్, సతీష్ పాల్గొన్నారు

## దళితవాడలో ఇంటి కరెంటు బిల్లులను ప్రభుత్వం మాఫీ చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్



భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు):
బడుగు, బలహీన వర్గాల ప్రజల గృహ విద్యుత్ బిల్లులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ అన్నారు. ప్రభుత్వం దళితుల గృహ విద్యుత్ బిల్లును మాఫీ చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, దళిత వాడల్లో ఉన్న కరెంటు బిల్లులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన దళితులు ఇప్పటికీ చాలా దీనవస్థలో ఉన్నారని, చాలా మంది కరెంటు బిల్లులు పెండింగ్ లో ఉన్నవని అన్నారు.

## ముల్కనూర్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు):
తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో కూడలి వద్ద కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ అధ్యక్షులు శనిగరం సదానందం, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గద్వాల పవన్ కళ్యాణ్, రేనికుంట్ల శ్రీనాథ్ పార్టీ సీనియర్ నాయకులు రాగం రమేష్, జక్కుల రాజు, గుడికందుల రాజు, పూర్ణ చందర్, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాయి బ్రాహ్మణ యువసేన అధ్యక్షులు మురహరి అనిల్ జన్మదిన వేడుకలు

ఇల్లందకుంట జూలై 24 (ప్రజామంటలు):
స్థానిక ఇల్లందకుంట మండలంలో మండల నాయి బ్రాహ్మణ యువసేన అధ్యక్షుడి జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి స్విట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఎల్ల వేళలా సేవా కార్యక్రమాలు చేసే మంచి మనసున్న మారాజు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో జంపాల రితేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, అలాగే వైద్య నారాయణ ధన్వంతరీ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మురహరి రాజు, కోత్వాల తిరుపతి ఇల్లందకుంట మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, విజయ గిరి మహేష్ నాయి బ్రాహ్మణ యువసేన మండల ప్రధాన కార్యదర్శి, అలాగే సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## ఇంటింటికి తిరిగి "ఫీవర్" సర్వే నిర్వహించిన వైద్య సిబ్బంది

### సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు):
మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి 'ఫీవర్' సర్వే నిర్వహించి, పరీక్షలు చేసి చికిత్స అందించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముతాహర్ రహ్మాన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల వలన సంక్రమించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది కేఎల్ఎన్ స్వామి, ఏ. స్వరూప, రాజమణి, సునిత, కవిత, వసంత, జి. కవిత, పి. స్వరూప గ్రామస్తులు పాల్గొన్నారు.



**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలోని సాయిరామ్ బిన్ని రైస్ మిల్లుపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు. సుమారు రూ. 9 లక్షల 10 వేల విలువ చేసే 350 క్వింటాళ్ల పీడీయస్ రైస్ సీజ్. మిల్లు యజమాని పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి పై కేసు నమోదు.**

## రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఆదిత్య వర్ధన్ పుట్టినరోజు



జనగామ జూలై 24 (ప్రజామంటలు):
రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ షామీర్ పేట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన జ్ఞానేందర్ కుమారుడు ఆదిత్య వర్ధన్ మొదటి పుట్టినరోజు హోమ్ అధ్యక్షులు తాలుక లక్ష్మణ్ ఆధ్వర్యంలో జ్ఞానేందర్ కుటుంబ సభ్యులు ఉత్సాహంగా వేడుకలు ప్రారంభించుకున్నారు. ఈ జనగామ ప్రాంతంలో సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ సేవా సొసైటీ ఎంతోమంది నిరుపేదలు అనాధలకు ఆసరాగా ఉంటుందని, ప్రతివారికి నిత్యం టి టిఫిన్ భోజనం మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫౌండేషన్ లో చాలామంది చేరే అవకాశం ఉందని, 60 సంవత్సరాలు పైబడిన అయోవృద్ధుల కనీసం వారి పనులు వారు చేసుకోగలిగే స్త్రీలు పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేందర్ కుటుంబ సభ్యులు రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ లోని వయోవృద్ధులతో పాటు హోమ్ సిబ్బంది సుంకర దేవేందర్, హోమ్ సహాయక కోఆర్డినేటర్ లక్ష్మీ ప్రసన్న, ఏఎన్ఎం మౌనిక, యోగా తెరపిస్ట్ మాధవి, అకౌంటెంట్ మార్క అనుష పాల్గొన్నారు.

## కెటిఆర్ జన్మదినం విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ

జనగామ జూలై 24 (ప్రజామంటలు):
బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సౌడ మహేష్, సుల్తాన్ గోవింద్ రెడ్డి, ఫయాజ్, వడ్లకొండ శివ, సోషల్ మీడియా కన్వీనర్ తుంగ సతీష్ పాల్గొన్నారు.





## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీరమ్మ బోనాల పండుగ శోభాయాత్ర..

జగిత్యాల జూలై 24 (ప్రజామంటలు):
పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు వీరమ్మ బోనాల పండుగ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాం ఎత్తుకొని బోనాల శోభాయాత్ర పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు సమీపంలోని వీరమ్మ ఆలయం వరకు చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాల శోభాయాత్రలో శ్రీ మడేళేశ్వర స్వామి బారీ ప్రతిమతో ఊరేగింపు చేస్తారు. మడేళేశ్వర స్వామి ప్రతిమ ను పలువురిని ఆకట్టుకుంది. ఈ వేడుకలలో మహిళలు, రజక సంఘం నాయకులు కులబందవులు పాల్గొన్నారు.

## రుణాల మంజూరు కు బ్యాంకు మేనేజర్లు మెప్మా బృందాలతో జిల్లా కలెక్టర్ సమావేశం



జగిత్యాల జూలై 24 (ప్రజామంటలు):
ఆగస్టు 15 నాటికి రూ. 50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన వినియోగదారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేయుటకు యూనియన్ బ్యాంక్ యొక్క ఆర్ఎచ్ అరుణ సవితా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ యొక్క అన్ని మేనేజర్‌లు, ఎస్ఈఆర్పీ మరియు మేప్మా బృందాలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ?50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన వినియోగ దారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్ఈఆర్పీ మరియు మేప్మా బృందాలను ఆదేశించారు. మండలవారీగా పురోగతిని, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి మహిళలకు రుణాలు సులభతరం చేయడానికి అన్ని ఫీల్డ్ ఫంక్షనరీలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. అదనంగా, పెద్ద రైస్ మిల్లు లను గుర్తించేందుకు సంబంధిత విభాగాలను కలెక్టర్ ఆదేశించారు, బ్యాంకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఏజీఎం శివకోటయ్య, డిఆర్ డిఏపిడి సంపత్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ పాల్గొన్నారు.

## 'నారాయణ' లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్

జనగామ జూలై 24 (ప్రజామంటలు):
విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు మమేకమవ్వాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా అన్నారు. జనగామలోని నారాయణ పాఠశాలలో డీజీఎం రిజ్వానా ఆధ్వర్యంలో చిన్నారులు, తల్లిదండ్రులకు ఏకరూప దుస్తుల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతోనే కాకుండా తల్లిదండ్రులతో కూడా చిన్నారులు మమేకమయ్యేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తులతో తాము తల్లిదండ్రులు సమానమనే భావన చిన్నారుల్లో కలుగుతుందన్నారు. దీంతో వారు చదువుల్లోను, సమాజంలోనూ చురుకుగా ప్రవర్తిస్తారన్నారు. ఈ మహా యజ్ఞంలో తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ఉమ్మడి బాధ్యత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హానా, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలేఖ, ఏఓ నరసింహాచారి, ఉపాధ్యాయులు అనిత, మమత, స్వాతి పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

లనిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్



# బద్ధకం




నరసింహపురంలో రాము అనే బాలుడు ఉండేవాడు. అతడు బద్ధకస్థుడు. అతని తల్లి ఒకసారి గ్రామ సంత నుండి తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను తెచ్చింది. కానీ అనుకోకుండా వారికి పొరుగు గ్రామానికి పోవాల్సి వచ్చింది. అప్పుడు రాము తల్లి "ఒరేయ్! నిన్ననే ఎంతో డబ్బు ఖర్చు పెట్టి కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లను తీసుకొని వచ్చాను . కానీ నాకు చాలా అస్వస్థతగా ఉంది. ఆ పండ్లు కూరగాయలు ఆ కుగ్రామంలో దొరుకుతాయో లేదో! . వాటిని ఇక్కడ నుంచి పట్టుకొని పోదాం "అని అంది. అప్పుడు రాము " ఎందుకమ్మా!ఆ బరువు నా చేత మోయిస్తావు . మళ్ళీ రెండు రోజులకు మనం వస్తాంగా! ఈలోపున వాటికి ఏమీ కాదు. ఇక్కడికి వచ్చిన తర్వాత తినవచ్చులే!" అని అన్నాడు. ఇలా వారు అకస్మాత్తుగా ఆ కుగ్రామానికి వెళ్లి అక్కడ పది రోజులు గడపవలసి వచ్చింది. రాముకు అతని తల్లి కాలినడకన వెళ్లి వాటిని తీసుకొని రమ్మని చెప్పింది. కానీ రాము బద్ధకంతో తల్లి మాటను పెడచెవిన పెట్టాడు. అంతేకాకుండా అతడు తల్లితో "వాటికి ఏమీ కాదమ్మా!" అని అన్నాడు.

పది రోజుల తర్వాత వారు ఆ కుగ్రామం నుండి తిరిగి తమ స్వగ్రామానికి వచ్చారు . అప్పుడు ఆ ఇల్లంతా మురుగు వాసనతో నిండి ఉంది. ఆ కూరగాయలు ,పండ్లు పాడైపోయి కనిపించాయి. ఆరోజే అతని తల్లికి తీవ్రమైన జ్వరం వచ్చింది . వైద్యుడు ఆమెను పరీక్షించి ఆమెకు తాజా పండ్లు ,కూరగాయలు ,ఆకుకూరలు పెట్టమని రాముకు సూచించాడు. కానీ వారి ఇంట్లో నయా పైస లేదు . "అయ్యో! ఇదివరకు మా అమ్మ వాటిని కుగ్రామంలో తిని ఉంటే ఈ జ్వరం రాకపోవును కదా! మంచి పోషక పదార్థాలు ఆమెకు అందును కదా! నా బద్ధకం కారణంగా మా అమ్మకు జ్వరం వచ్చింది" అని వెంటనే ఇరుగు పొరుగు వారి దగ్గర చేబదులు తీసుకొని బద్ధకం వీడి రాము సంతకు వెళ్ళాడు .

అక్కడ అనుకోకుండా ఆరోజు ఆ సంత మూసివేయబడి ఉంది . "అయ్యో! నా వల్లనే ఇలా జరిగింది" అని రాము అనుకొని తిరిగి ఇంటికి మరలి వచ్చాడు. ఇంతలో పక్కింటి పిన్ని గారు తమ ఇంట్లో దాచుకున్న కూరగాయలు ,పండ్లు తెచ్చి వాడుకొమ్మని రాముకు ఇచ్చింది . ఆమె ముందు జాగ్రత్త కు రాము ఆశ్చర్యపోయి తాను ఇక ముందు బద్ధకాన్ని వీడతానని తన తల్లితో చెప్పాడు . ఆ మాటలకు తల్లి ఎంతో సంతోషించింది . ఆమె ఆ తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తిన్న రెండు రోజులకే ఆమెకు అస్వస్థత మాయమైంది . రాము ఎంతో సంతోషించి ఆరోజు నుండి బద్ధకాన్ని వీడి ఎప్పటి పనిని అప్పుడే చేయసాగాడు.

రచన: సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి.9908554535

## నా "భారతనారి"...అంటే...?

అలంకరణ పేర
అంగడిబొమ్మలా
అర్ధనగ్నంగా...!
అందంపేర గుడిపైన
బూతుబొమ్మలాజి
గుట్టురట్టయ్యేలాజి
అసహ్యంగా..!

నాగరికత పేర
వాత్సాయనుడిజి
కామశాస్త్రంలో
శృంగార భంగిమలా
అసభ్యకరంగా...!
బరితెగించి నవ్వుతూ
నడిబజార్లో తిరిగేది...
నా "భారతనారి" కాదు...

హొయలు పడుతూ...
వంకర్లు తిరుగుతూ
పబ్లిక్ గా రోడ్లమీద
పగలబడి నవ్వేది...
నా "భారత నారి" కాదు...

ప్రబంధ నాయకిలా
ప్రపంచ సుందరిలా
అందాలను ఆరబోసేది...
అంగాంగ ప్రదర్శన చేసేది...
నా "భారతనారి" కాదు...

దూరదర్శన్ లో
ప్రవహించే ఫారిన్
కల్చర్ కి ప్రతిరూపం...
నా "భారతనారి" కాదు...
ఎముకల గూడుగా
మార్చే ఎయిడ్స్ ను
దిగుమతిచేసే..."దిష్టిబొమ్మ"...
నా "భారతనారి"...కాదు...

నా "భారతనారి"...అంటే..?
తలనిండా పూలు పెట్టి
కాళ్ళకు పారాణి రాసి
ఒక కన్న "తల్లిలా"
కనిపించు..!
నుదుట "చక్కనిబొట్టు" పెట్టి
ఒక "అక్కలా" అగుపించు..!

కాలి మువ్వల సవ్వడితో...
చేతి గాజుల గలగలలతో...
ఒక "చెల్లిలా" అనిపించు..!
పట్టుచీర కట్టి
బంగారునగలెట్టి
దేదిప్యమానంగా వెలుగుతూ
ఒక "దేవతలా" దర్శనమిచ్చు..!

నా "భారతనారి"...అంటే..?
"సీతమ్మ
తల్లిలా"...భగభగమండే
అగ్నిగుండంలో దూకే
"ఆదిపరాశక్తి"..!

నా "భారతనారి"...అంటే..?
"సతీసావిత్రిలా"...సంస్కృతికి..
.
సంప్రదాయాలకు...సహనాని
కి...
సంస్కారానికి..."సజీవ
సంకేతం"..!

నా "భారతనారి"...అంటే..?
ఆప్యాయతకు...అనురాగానికి.
..
నిస్వార్థ సేవకు...నిలువెత్తు
నిదర్శనమై...
"మదర్ థెరిసాలా"
ప్రపంచానికి
"ప్రేమపరిమళాలను"
పంచే"శాంతిపావురం"..!

రచన:
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

# మాటల్లోనే మూసి శుద్ధి - పాలకుల్లో లోపించిన చిత్తశుద్ధి

హైదరాబాద్ నగరం మధ్యలోంచి వెళ్ళే మూసీనదిలో ఉన్న మురుగు నీటిని శుద్ధి చేయనున్నట్లు రానున్న నలుగున్నారేళ్లలో రూ" 1.5 కోట్ల వ్యయంతో మూసీ పునరుజ్జీవనం సుందరీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం స్వాగతించదగిన చర్య.

కాలుష్య మూసీ నది పునర్జీవనం సుందరీకరణ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం 'ప్రస్తుత ప్రభుత్వాల మాటల్లోనే మూసి శుద్ధి జరుగుతుంది కానీ ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపించింది. సార్వత్రిక ఎన్నికల్లో జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని పార్టీలకు మూసీ పరివాహ అభివృద్ధి మూసీ సుందరీకరణ ఎన్నికల నినాథంగాన మిగిలిపోయింది. ఎన్నికల అనంతరం మూసీ సుందరీకరణ అంశాన్ని మరిచిపోవడంలో రాజకీయ పార్టీలు పోటీ పడడం శోచనీయం. రానున్న ఐదేళ్లలో రూ" 1.50లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ 'మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయబోతున్నట్లు సీ' ఎం'ఎ' రేవంత్ రెడ్డి చెప్పారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో మూసి సుందరీకరణకు రూ"50 వేల కోట్లు ఖర్చు చేస్తామని 50 వేల కోట్లతోఅంచనా వేశారు. తర్వాత కొన్ని రోజులకు అంచనా వ్యయాన్నిరూ" 75 వేల కోట్లకు పెంచారు 5 నెలలు గడవకముందే రూ" కోట్ల 50 వేల కోట్ల నుండి 75 వేల కోట్లకు రూ"150వేల కోట్లకు అంచనాలు పెరిగిపోయాయి. మాటల దశలోనే మూసి ప్రాజెక్ట్ వ్యయం పెరిగితే చేతల దశకు వచ్చేసరికి ఇంకెంత పెరుగుతుందోనని సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మూసీ నది కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రో రైల్ నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీని వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రయాణించే సమయం ఆదా అవుతుంది.

మూసీ పరిసరాలను లండన్ థీమ్స్ రివర్ ఫ్రంట్ తరహా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పించడం అభినందనీయం. మూసీనది అభివృద్ధి సహజవనరుల 'మానవ వనరుల వికాసానికి దోహదపడే చర్యగా అభివర్ణించ వచ్చు. మూసీ నది సుందరీకరణ హైదరాబాద్ నగర ప్రజల చిరకాల వాంఛ.

పని ప్రారంభం కాక ముందే కొన్ని నెలల స్వల్ప వ్యవధిలోనే కనీసం పనులు ప్రారంభమై పట్టలెక్కని మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వ్యయం అమాంతంగా లక్షల కోట్లకు పెర్గడం చూస్తుంటే



మూసీ శుద్ధి

ప్రాజెక్టు నాయకులకు కాంట్రాక్టర్లకు కాసులు కురిసే బంగారు భాతుకానున్నదా అన్న అనుమానాలకు తావిస్తుంది.

ఆర్ అండ్ బి శాఖ రాష్ట్రమంత్రి 'కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ ఇంజనీర్స్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా హాజరై రూ"40వేల కోట్లతో మూసీ ప్రక్షాళన ఎక్కడికక్కడ ఎస్టీ పీల నిర్మాణం' టూరిజం స్పాట్స్ అభివృద్ధి పరుస్తా మన్నారు. ముఖ్యమంత్రి లెక్క ప్రకారం మూసి సుందరీకరణ రూ" 1.50 వేల కోట్లతో అభివృద్ధి పరుస్తామని వెల్లడించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ నిపుణులు 'సాంకేతిక నిపుణులు 'అధునాతన పరిజ్ఞానం కలిగిన ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన నైపుణ్యాలుగల ఆర్కిటెక్టర్లు' పర్యావరణ వేత్తలు 'సామాజికవేత్తలు ' ఆర్థిక వేత్తలు 'వ్యాపార నిపుణులు న్యాయ నిపుణులతో ప్రత్యేక కమిటీ నియమించి మూసీ సుందరీకరణ ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయించి అంచనాలు తయారు చేయించాలి.

స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక సంస్థ ఏర్పాటుచేసి మూసీ నది పునర్జీవన ప్రక్రియలో విదేశీ సంస్థల నుండి పెట్టుబడులు 'ప్రభుత్వ ' పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం మూసీ అభివృద్ధి పాలనానిర్వహణకు "స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక పాలనా విభాగాన్ని" ఏర్పాటు చేయాలి.

అక్రమ నిర్మాణాలతో కుంచించుకు పోయి మూసీ మురుగు కాలువగా మారింది.



గుర్రపు డెక్కల ఆకుతో దోమలు వృద్ధి చెంది దోమల బెడద ఎక్కువై పరిసరప్రాంతాల్లో నివసించే ప్రజలు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుంది.మూసిలో పడేసే వ్యర్థాలతో అధిక శాతం విషపూరిత రసాయనాలు వుండడం వల్ల వీటిని శుద్ధి చేయడం పెద్ద సవాల్ గా పరిణమించింది. కాల కూట విషంలా మారిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాలి. విషపూరిత పారిశ్రామిక వ్యర్థాలు కలపకుండా కఠిన చట్టాలు అమలు చేయాలి. అధునాతన "సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్" ఏర్పాటు చేయాలి. అభివృధి చెందిన దేశాలు వాడుతున్న పరిజ్ఞానాన్ని పరిశీలించాలి.ఆదేశాల పరిజ్ఞానాన్ని మనదేశ పరిస్థితులకు అనుగుణంగా మార్చి అమలు చెయ్యాలి.

మూసీ కాలుష్యం అరికట్టాలి

మూసీ నది కాలుష్యంతో జల జీవాలు అంతరించిపోయాయి. పశు సంపద క్రమేపీ కనుమరు గవుతుంది .

మూసి కాలుష్యాన్ని అరికట్టడానికి సమగ్రమైన చర్యలు తీసుకోవాలి. దోమలకు ఆలవాలం దెబ్బతింటున్న ప్రజారోగ్యం. మూసీ దోమలకు నిలయంగా మారి కాలుష్యం పెరిగి ప్రజా రోగ్యం దెబ్బతింటుంది. బిల్డింగ్ నిర్మాణాల వ్యర్థ పదార్థాలను మూసీలో వదలడంవల్లనీరుప్రవహించకుండఅడ్డుకుంటుంది.

రాజకీయాలకు అతీతంగా మూసీ నది అభివృద్ధి చేయాలి.

మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసం వుండే నివాసితులు ' అసోసియేషన్స్ ను' పౌరసమాజాన్ని'మూసీ ప్రక్షాళనలో భాగస్వాములను చేయాలి. ప్రభుత్వం సమగ్ర పట్టణ ప్రణాళికల రూపకల్పనతో మూసీనదిని హైదరాబాద్ ప్రజలకు మంచి నీటిని అందించే నదిగా తీర్చిదిద్దాలి.

నేదునూరి కనకయ్య.
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరమ్
9440245771

# ప్రజా ప్రభుత్వం పై విమర్శలా?

## పుట్ట మధుకర్ తెలిసి తెలియని ఆరోపణలు చేయడం సిగ్గు సేటు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు



మహాదేవపూర్ జూలై 24 (ప్రజామంటలు): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు మాట్లాడుతూ.... బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధుకర్ ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టు ను సందర్శించి కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తూ అవాకులు, చెవాకులు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన బ్యారేజి సక్రమంగా నిర్మించలేదని కేంద్ర జలశక్తి శాఖ బృందం డ్యామ్ సేఫ్టి అధికారులు ప్రాజెక్ట్ ను సందర్శించి మేడిగడ్డ ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉంది అని నిపుణులు చేపిన విషయాన్ని పుట్ట మధుకర్ ను తెలియక పోవడం శోచనీయమని ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో అత్తికొద్ది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు పుట్ట మధుకర్ డ్యామ్ సేఫ్టీ అధికారులకు శక్తి శాఖకు సంబంధించిన అధికారులతో వాటర్ ఒక అఫ్డావిటూ ఇచ్చి ప్రజల బాధ్యత మాదే అని నష్టపరిహారమైన మేమే భరణిస్తామని ప్రజలకు అబ్డావిట్ అధికారులకు సమర్పించాలని చేయాలని బిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు పాక్స్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... మేడిగడ్డ ప్రాజెక్టు ను ఎందుకు సందర్శించరో ప్రజలకు అర్థం కాకా అయోమయంలో పడ్డారని అన్నారు. గత ప్రభుత్వం లో నీవు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృత్వంలో మేడిగడ్డ ప్రాజెక్టు డిజైన్ చేసి ఆగ మేఘాల మీద పనులు పూర్తి చేసింది మీరు కాదని గుర్తు చేశారు మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన సమయంలో కేంద్ర జల శక్తి వనరుల శాఖ అధికారులు మరియు డ్యామ్ సెఫ్టి అధికారులు, రాష్ట్ర ఇంజనీర్ల బృందం సందర్శించి మెడిగడ్డ ప్రాజెక్టు ను మేడిగడ్డలో కట్టడమే సరైంది కాదు అని చెప్పిన వినకుండా ఇష్టం వచ్చినట్లు విచ్చలవిడిగా రీ-డిజైన్ చేసి ప్రజల సొమ్మును నీళ్ల పాలు చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో అప్పటి ఈ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ఈ ప్రాంతానికి అన్యాయం జరిగే నిర్ణయం తీసుకొని ఈ ప్రాంత భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనీయకుండా చేసిన ఘనత అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కాదా అని సల్ల తిరుపతిరెడ్డి విమర్శించారు. మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ మాట్లాడుతూ మేడిగడ్డను సందర్శించిన పుట్ట మధుకర్ కు ఈ ప్రాంత ప్రజలపై ఎలాంటి ప్రేమ ఉన్న మాజీ ముఖ్యమంత్రి కి బ్యారేజీ కూలిపోయిన సందర్భంలో అప్పుడు మా మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆ కూలిపోయిన బ్యారేజీని సందర్శించడానికి వెళ్ళినప్పుడు పోలీసులతో ఆపిన చరిత్ర నీది కాదని అని మేము గుర్తు చేస్తున్నాం. పుట్ట మధుకర్ కు ప్రేమ ఉంటే అయినా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులకు పంట నష్టపరిహారం కావచ్చు బ్యాక్ వాటర్ వల్ల నష్టపోయే రైతులు అందరికీ నష్టపరిహారం ఇవ్వడంలో ఎందుకు ఇబ్బంది మేము ఆయనని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నాం నీకు గాని నీ బిఆర్ఎస్ పార్టీ కానీ చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో భాగంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు మా నాయకుడు దుద్దిల శ్రీధర్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేది ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై నీ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే ఈ ప్రాంత ప్రజలు సహించరని అన్నారు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నీరు అందించే కార్యక్రమాన్ని చేసేది శ్రీధర్ బాబు కదా అని మీకు తెలియకుంటే తెలుసుకోవాలని ఇక్కడ ప్రజలు నిన్ను హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాల ధరూర్ క్యాంప్ సి టైప్ క్వార్టర్స్ లో నివాసముంటున్న నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను వెంటనే కేటాయించాలి

### ఇండ్లను కేటాయించిన తర్వాతనే సి టైప్ క్వార్టర్స్ ను ఖాళీ చేయించాలి

### నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలి:డాక్టర్ బోగ శ్రావణి

జగిత్యాల జులై 24 (ప్రజామంటలు): జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో సీ టైప్ క్వార్టర్స్ లో దాదాపు 150 నిరుపేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు, గత రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ అధికారులు వచ్చి క్వార్టర్స్ ఖాళీ చేయాలని తెలిపి వెళ్లారు. దీంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఉన్నపలంగా ఖాళీ చేయడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వారికి కొంత సమయం ఆరు నెలల గడువు ఇవ్వగలరని కోరుతున్నారు, కూలి పని చేస్తూ, చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారు ఈ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారు. మీరు వారిపై దయతలిచి నూక పెల్లిలో నిర్మాణం చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, 9వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ గడ్డల లక్ష్మి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన బొగ్గారపు శ్రీనివాసు



జనగామ జూలై 24 (ప్రజామంటలు): జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు (జె) గ్రామవాసి పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొగ్గారపు శ్రీనివాసు, వాణిశ్రీతో కలిసి తాను చదువుకున్న ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సెక్టోరియల్ ఆఫీసర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ రమేష్ చేతుల మీదుగా టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరును విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా చేసిన దాతృత్వానికి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులకు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్ రెడ్డి, భగవాన్ రెడ్డి జూలూరు రమేష్, గౌసియా బేగం, రాజు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## బౌద్ధ నగర్ లో ఘనంగా కేటీఆర్ బర్త్ డే సెలబ్రేషన్స్

సికింద్రాబాద్ జులై 24 (ప్రజామంటలు): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను బుధవారం బౌద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బౌద్ధ నగర్ జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీసులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శానిటేషన్ వర్కర్లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్, రాజేష్, మానస, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

**అసెంబ్లీ సమావేశాలలో బీసీ కుల గణన చేయడానికి చర్చకు స్పీకర్ అనుమతి తీసుకోవాలని చర్చ జరిపి అసెంబ్లీ ఆమోదంతో బీసీ జన గణన కులగణన చేయాలని అన్ని జిల్లాలకు చెందిన కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు మంగలపల్లి జనార్దన్ డిమాండ్.**



## ముదిరాజులను బీసీ 'ఏ' లోకి మార్చాలని కలెక్టర్ కు వినతి పత్రం



సికింద్రాబాద్ జూల్కై 24 (ప్రజామంటలు): రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని కోరుతూ రాష్ట్ర ముదిరాజ్ నాయకులు బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ కు వినతిపత్రం సమర్పించారు. గత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో 15 ద్వారా ముదిరాజులని బిసి డి నుండి బీసీ ఏలోకి మార్చుతూ ఉత్తర్వులు జారీ చేశారని, దానిని ఇప్పుడు అమలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం హైదరాబాద్ నగర అధ్యక్షులు తొట్ల సురేందర్, నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు, శంకర్, సాయి, శివ, రవీంద్ర పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జూలై 24 (ప్రజామంటలు): జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం లోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల పురోగతిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాషా షేక్ తనిఖీ చేశారు. వనపర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఈ సందర్భంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు, మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. గుణాత్మక విద్యలో భాగంగా బోధన అభ్యసన ప్రక్రియల తీరును గురించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సంభాషించారు. 100 శాతం ఉత్తీర్ణత ధ్యేయంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన కాలనీ యందు హాజరు పట్టికను పరిశీలించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఎ.శ్రీదేవి ఎస్ జి టి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో సదరు ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి రాము, మండల్ ప్రత్యేక అధికారిణి కె. ఆర్.లత , మండల తహ సిల్దారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు విష్ణు మూర్తి మండల నోడల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ కెసిఆర్ పంతాలోనే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి

### నాడు కేంద్రం ఏమిచ్చిందని కెసిఆర్ వ్యాఖ్యలు చేశారు

### నేడు రేవంత్ రెడ్డి అదే రాగం పాడుతున్నారు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





చిగురుమామిడి జూలై 24 (ప్రజామంటలు): బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారని, రాష్ట్రం మీద కేంద్రం వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సమంజసం కాదని, గత బిఆర్ఎస్ కెసిఆర్ కేంద్రం ఏమిచ్చిందని వ్యాఖ్యానించినట్టుగానే నేడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం బిజెపి చిగురుమామిడి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో దేశ ముఖచిత్రం మరింతగా మారిపోయి, ప్రపంచంలోనే బలమైన3వ ఆర్థిక దేశంగా అవతరించే అవకాశం ఉందన్నారు. దీన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని , అందుకే బడ్జెట్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫి అంశాలను పక్కదారి పట్టించడానికి బడ్జెట్ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తుందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో తెలంగాణకు మేలు జరిగే అవకాశం ఉన్న రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర రాజధాని చుట్టూ ఆర్ ఆర్ ఆర్ నిర్మాణానికి వేలకోట్ల రూపాయలు , విలువైనకంటోన్మెంట్ భూముల అప్పగింత, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు అందిస్తు సహకారం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత లేదని, నేడు తన స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు., నాడు కెసిఆర్ అవలంబించిన విధానాలను నేడు రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, రాజకీయాల కోసం బు కేంద్ర ప్రభుత్వంను బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తే గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ ని బలోపేతం చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, బీజేపీ నాయకులు అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, గరుదాస్ సతీష్, కంది శంకర్, గునుకుల మధుసూదన్ రెడ్డి, కాశవేని రమేష్, రఘు, ముత్తయ్య, పోచయ్య, సంపత్, పదాల శ్రీనివాస్, బీమార లక్ష్మాన్, కొంకటి లక్ష్మణ్, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రిటైర్డ్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**

జమ్మికుంట జూలై 24 (ప్రజామంటలు): చాణక్య డిగ్రీ కళాశాల జమ్మికుంట లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (తాప్రా) జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగె చంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించ నైనది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ చందుపట్ల జనార్ధన్ గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఎ లను వెంటనే ప్రకటించి నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదే విధంగా పెన్షనర్స్ ఈ ఎచ్ ఎస్ స్కీం ను అమలు పరుస్తూ ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్ లను ఏర్పాటు చేసి, కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు పెన్షనర్స్ జేఏసీ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 30 వ తేదీన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పెన్శనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఇట్టి సమావేశం లో ప్రధాన కార్యదర్శి కట్టా నాగభూషణ చారి, ఉపాధ్యక్షులు బొంగొని వెంకటయ్య, మునీరోద్దీన్, రామస్వామి, హుజురాబాద్ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, కోశాధికారి మండల వీరస్వామి, జమ్మికుంట గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, గాజె గంగయ్య, రహీం, సారభద్ర స్వామి, కాంతయ్య, జె. దేవయ్య. హసన్, వి. రామ బ్రహ్మం, . లక్ష్మయ్య, బిట్టు సమ్మయ్య, రవీంద్రా చారి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రేసులో అభ్యర్థి వేముల సాయి



సైదాపూర్ జూలై 24 (ప్రజామంటలు): సైదాపూర్ మండలంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని రేసులో అభ్యర్థులు ఎన్నిక బరిలో నిలిచారు. సోమవారం నాటికి నామినేషన్లు పూర్తయ్యాయి, అధ్యక్ష పదవికి ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని. ఎవరికైతే ఆన్లైన్లో ఎక్కువ ఓటింగ్ వస్తుందో వారే మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని రేసులో మూడు సంవత్సరాలు కొనసాగుతారు. మండల కేంద్రానికి చెందిన వేముల సాయి కుమార్, దండ రామ్ రెడ్డి,అసరి రఘు, బోడిగా చంద్రమౌళి, బానోతు తిరుపతి సుంకరి త్రినేష్ ,వీరు మండల స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో ఉన్నటువంటి అభ్యర్థులు. వేముల సాయికుమార్ సైదాపూర్ మండల కేంద్రం ంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకై పని చేశారు, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ ఎంపీ గెలుపులో కార్యకర్తలను సమ న్యాయం చేసి తన వంతు పాత్ర వహించి పూర్వం మండలంలో పార్టీ కార్యకర్తల మధ్య సాంకేతత లోపించడంతో అందర్నీ సమన్వయం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై అందర్నీ ఒకే తాటిపై నడిపించిన ఘనత వేముల సాయి కుమార్ అందరికీ సమన్యాయం చేశారు.

## నీటి వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన ప్రాంతాలను సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం జూలై 24 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని యామాపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య ఉన్నటువంటి నిర్మాణం లో ఉన్న బ్రిడ్జ్ రాకపోకలకు తాత్కాలికంగా పోసిన వంతెన వర్షల ప్రభావం వల్ల వరద ప్రవాహానికి కొట్టుకపోవడం జరిగింది. దానిని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగ రావు వంతెన నిర్మాణం తొందరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాస శ్రావణ్, క్యాతం తిరుపతి రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, గంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బండి రాజేష్, ఎలాల వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి,లక్ష్మి నారాయణ, రాజశేఖర్ యాదవ్, ఆనంద్, గణేష్, నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 13వ వర్థంతి వేడుకలు

**తాత గారి ఆశయాలను కొనసాగిస్తా**

**వర్థంతి సందర్భంగా బాలికల ప్రభుత్వ పాఠశాలకు వాటర్ పూరిఫయిర్ అందజేత..**

**నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థినిని ఎంబిబిఎస్ చదివిస్తున్న ప్రణవ్..**

**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్**

జమ్మికుంట జూలై 24 (ప్రజామంటలు): రాజకీయ దురంధరుడు,స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని, వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్థంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో వొడితల ప్రణవ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరపల్లి మోహన్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారు ఇది అడిగిన వారికి లేదన కుండా సహాయం చేయడమే కాకుండా, పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు గారు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ. నరసింహరావు కు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ



ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలిక పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు.తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్ధిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు వచ్చింది. తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోని రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. విద్య, వైద్యం, పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వొడితల రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ లను కలిసిన టీజీజీడీఏ నేతలు





సికింద్రాబాద్ జులై 24 (ప్రజామంటలు): నూతనంగా నియమితులైన గాంధీ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ సిహెచ్ఎన్ రాజకుమారి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఇందిర లను బుధవారం తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ గాంధీ యూనిట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీజీజీడీఏ ప్రెసిడెంట్ డాక్టర్ భూపేందర్ రాథోడ్, సెక్రెటరీ డాక్టర్ అబ్బయ్య, డా. రవి, డా. నాగరాజు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ఎన్.ఎస్.ఎస్. స్టూడెంట్స్ కు అవెర్నెస్



సికింద్రాబాద్ జూలై 24 (ప్రజామంటలు): ట్రాఫిక్ రూల్స్ పై ట్రాఫిక్ ట్రైనర్స్ బుధవారం పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ లో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేనిపక్షంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్టూడెంట్స్ కు వివరించారు. బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను అతిక్రమించవద్దన్నారు. 18 ఏండ్లు నిండినవారు మాత్రమే వాహనాలను నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. ఈ అవెర్నెస్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ అమర్ నాథ్ శర్మ, ట్రాఫిక్ ట్రైనర్స్ కె.వేణుగోపాల్, కె.అనిల్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్ కె.బాబు, టి.రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

చిగురుమామిడి జూలై 24 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి మరియు పురపాలక శాఖ మంత్రివర్యులు, భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకు కటింగ్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కి అత్యంత సన్నిహితుడు కేటీఆర్ గారు అని అన్నారు. అలాగే రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారి బాటలో నడుస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి గా రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి తండ్రికితగ్గ తనయుడు అనిపించుకున్నాడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో



చైర్మన్ జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, నాయకులు దుడ్డెల లక్ష్మినారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, కల్వల సంపత్ రెడ్డి, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీళ్ల వెంకటేశం, నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, మహంకాళి కొమురయ్య మరియు యువకులు పాల్గొన్నారు.

## "అవకాడో" తోటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు



కందుకూర్ / రంగారెడ్డి జిల్లా జూలై 24 (ప్రజామంటలు): వ్యవసాయం సుభిక్షంగా ఉంటేనే ప్రపంచం సురక్షితంగా ఉంటుందని నమ్మే ముల్కనూర్ సొసైటీ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో తోటల పెంపకంలో రాణిస్తున్న "ఆవకాడో" హార్టికల్చర్ పంటల తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ%. అవకాడో దిగుబడి పంటల ఉత్పత్తిలో అద్భుతాలు సృష్టిస్తుందని అన్నారు. తోటల పెంపకం, సాగు విధానాలపై అధ్యయనం చేసేందుకు ముల్కనూర్ సొసైటీ వ్యవసాయ అధికారులు వెళ్లారు. రాబోయే రోజుల్లో ఈ తోటలతో రైతులు అధిక దిగుబడిని, లాభాలను ఆర్జించవచ్చు అని అన్నారు. వ్యవసాయ అధికారులు సంగ శ్రీనివాస్, స్వామి రావు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బడ్జెట్‌లో మోడీ సర్కార్, మొండి చెయ్యి

- జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు
- సర్వాయి పాపన్న మోకుదెబ్బ సంఘము




జమ్మికుంట జూలై 24 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కు నిధులు కేటాయించక పోవటం అన్యాయమని దీన్ని బట్టి ప్రతిపక్ష ప్రభుత్వాలు ఏర్పడిన రాష్టాల్లో మోడీ ప్రభుత్వ%శీ% స్పష్టమైన వివక్ష చూపిస్తోందని అర్థం అవుతుందని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ అన్నారు.ఈ బడ్జెట్ వివిధ రాష్టాలకు కేటాయింపులు చూసినట్టు ఐతే పేదల సంక్షేమాన్ని వదిలి మోడీ తన ప్రభుత్వాన్ని కాపాడు కోవడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు కనపడుతోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అత్తెసరు మార్కులతో గద్దెనెక్కుతే తెలంగాణ రాష్టం 17 ఎం.పి సీట్లలో గతంలో ఎన్నడు లేని విదంగా 8 ఎంపి సీట్లు ఇచ్చి అత్యదిక ఓటింగ్ శాతాన్ని ఇస్తే తెలంగాణకు బడ్జెట్ లో మోడీ మొండి చేయి చూపటం విస్మ యానికి గురిచేసిందని వీర స్వామిగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్టానికి చెందిన ఇద్దరు మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ఎం.పి లు సైతం తెలంగాణకు జరిగిన అన్యాయం పై నోరెత్తటం లేదని పైగా ఎంతో సంతృప్తి నిచ్చిందని అనడం విడ్డురంగా ఉందని వీరస్వామిగౌడ్ అన్నారు. బడ్జెట్ లో ఎప్పటిలాగే బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ మంత్రులు ఎంపీ లు ప్రత్యేక చొరవ చూపి నిధులు తెచ్చే ప్రయత్నం చేయాలని లేకుంటే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురవుతుందని వీరస్వామిగౌడ్ అన్నారు.

## ఘనంగా గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిగురుమామిడి జూలై 24 (ప్రజామంటలు): కోహెడ మండల కేంద్రంలో గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన మండల అధ్యక్షుడు ఎండి ఓవేజ్ సీనియర్ యూత్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్ ఆధ్వర్యంలో గవ్వకమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వంశీధర్ రెడ్డి అభిమానులు గజమాలతో శాలువాలతో గవ్వ వంశీధర్ రెడ్డి ని ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... వంశీధర్ రెడ్డి చిన్నతనం నుండి సామాజిక స్పృహతో పేద ప్రజలకు అండగా ఉంటూ విద్యార్థులకు యువతకి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించి కరోనా కష్టకాలంలో నిరుపేదలకు తన వంతు సహాయం చేసిన గొప్ప నాయకుడు అని వారు కోహెడ మండలంలో వంశీధర్ రెడ్డి జన్మించడం మా మండల ప్రజలందరి అదృష్టమని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అందరికీ స్ఫూర్తిగా ఉండాలని భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు వంశీధర్ రెడ్డి అభిమానులు ఆత్మీయులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వివక్షపై అసెంబ్లీలో నిరసన తీర్మానం

పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

**అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. అవగాహనా రాహిత్యంతో కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు 'మాకు జవాబు చెప్పండి చాలు. మీకు కేసీఆర్ అవసరం లేదు' అని కేటీఆర్ వ్యాఖ్యానించడంతో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పుకొని నేను మంత్రిని కాలేదు. కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యా. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నా. అంతకంటే దారుణం అని అన్నారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ 'రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చు' అని వ్యాఖ్యానించారు. దానికి రేవంత్ మళ్లీ కౌంటర్ ఇస్తూ 'పేమెంట్ కోటాలో సీఎంను కాలేదు. మొన్న భారాస నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారు' అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా?' అని ప్రశ్నించారు. ఆ తర్వాత మళ్లీ సీఎం రేవంత్ మాట్లాడుతూ కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 'మాకేమీ అక్కర్లేదు.. మీ ప్రేమ చాలని చెప్పిన మనిషి కేసీఆర్. విద్యుత్‌పై రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక విధానమే లేదు. రూ.7లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయారు. భారాస పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసింది. గత ప్రభుత్వ పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. మీరేం చేశారో చూశాకే ప్రజలు తీర్పు ఇచ్చారు. భారాసకు అసెంబ్లీలో వచ్చిన మెజారిటీ లోక్‌సభ ఎన్నికల్లో రాలేదు. లోక్‌సభలో గుండుసున్నా దక్కినా తీరు మారకుంటే ఎలా?ఇప్పటికైనా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం మాట్లాడాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు. అనంతరం కేటీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చర్చను సమర్థిస్తున్నట్లు తెలిపారు. 'విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడాం. మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేశాం. రాష్ట్ర హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతాం. యాచిస్తే ఏమీ రాదు.. శాసించి సాధించుకోవాలి. దిల్లీ తత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడింది. భాజపాకు వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బంది కేంద్ర వివక్షను ఎండగట్టడంలో మేం సహకరిస్తాం. గతంలో కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశాం. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారు. చిన్నవయసులోనే సీఎం అయ్యారు. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకూ మేం మద్దతివ్వలేదు. దళితుడు రాష్ట్రపతి, తెలుగు బిడ్డ ఉపరాష్ట్ర అభ్యర్థులుగా అయ్యే సమయంలో మద్దతిచ్చాం. కేసీఆర్‌ను కాదు.. ధైర్యముంటే మోదీని తిట్టండి. ఎన్నికలకు ఆరు నెలల ముందు రాజకీయాలు చేద్దాం. ఎన్నికల తర్వాత నాలుగున్నరేళ్లు ప్రజల గురించి ఆలోచిద్దాం. ఏం చేసినా బహిరంగంగానే చేశాం.. చీకటి ఒప్పందాలు మాకు అలవాటు లేదు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుంటే మేమేం చేస్తాం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదు. ఎవరో పత్రికల్లో రాసినదాన్ని పట్టుకుని సభలో మాట్లాడితే ఎలా? కేటీఆర్ సభతోపాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదు. సింగరేణి అంశంపై చర్చించేందుకు మేం సిద్ధం అని భట్టి స్పష్టం చేశారు.తెలంగాణలో శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడించడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని.. బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్‌గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా స్జబెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. సభలో ముఖ్యమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు సభను కేటీఆర్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గాలివాటం మాటలను సభలో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా ప్రతిపక్షం తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని.. సభలో ఆ చీకటి ఒప్పందాల గురించి చెప్తారా.. లేదా బడ్జెట్‌పై ఇంకేమైనా వాళ్ల అభిప్రాయం చెబుతారో తెలుసుకోవడానికి చర్చను ప్రారంభించామన్నారు. ఇప్పటిరవకు కేటీఆర్ పేమెంట్‌కోటా అనుకున్నానని.. కానీ ఇప్పుడే ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. మా నాన్న మాకు చదువు లేకపోయినా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తాము స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగామన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశానని.. తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రి అవ్వలేదన్నారు. అవతలి వారిని కించపర్చాలనే ఉద్దేశంతో అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రంలోని మోదీ తీసుకున్న అన్ని నిర్ణయాలకు మద్దతు తెలిపారన్నారు. జిఎస్టీ, రైతు చట్టాలపై కేంద్రంలో బీజేపీకి కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. తెలంగాణను అప్పులలోకి నెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మోదీతో పదేళ్లపాటు స్నేహం చేసిన కేసీఆర్.. ఇప్పుడు కాంగ్రెస్‌ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తెలంగాణ హక్కుల కోసం మాట్లాడితే ప్రజలు విశ్వసిస్తారని.. లేదంటే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను క్షమించబోరన్నారు. ఎన్నో రకాల జబ్బులు ఉన్న వ్యక్తి.. నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నా.. తనకు పెళ్లికి పిల్ల కావాలని అడిగినట్లు బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి పాపాలు పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసినట్లు బీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు.

## నిధులు సాధించేందుకు సీఎం ఢిల్లీలో దీక్ష చేయాలి- కేటీఆర్,హరీశ్

తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మంగళవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తీర్మానానికి సంబంధించి ప్రభుత్వం చర్చను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు అంశాలపై స్పందించారు. అలాగే, సభకు కేసీఆర్ రాకపోవడంపై స్పందించారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. కేసీఆర్ గురించి, మా పార్టీ గురించి మాట్లాడే మాటలకు ఒకే సమాధానం చెబుతున్నానన్నారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలన్నారు.తీర్మానమని చెప్పారని ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సీఎం తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారని.. మీరు ప్రవేశపెట్టిన తీర్మానం ఏదీ? అంటూ మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. తీర్మానం లేకుండా చర్చ ఎక్కడున్నది ? ఇది స్వల్పకాలిక చర్చనా? తీర్మానమా? ఏం పెడుతున్నరో కూడా తెలియకుండా సభను నడుపుతున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ప్రవేశపెడుతామన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తాము పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపామని.. తీర్మానం ప్రవేశపెట్టే ముందు సంప్రదాయం ఏంటంటే.. అసలు ప్రభుత్వం ఏం చెప్పదలచుకున్నది ? ఏ అంశంపై చర్చ చేయదలచుకున్నది ? దానికి సంబంధించి ప్రతులు అందరికీ పంచాలి. ముఖ్యమంత్రి గతంలో మంత్రిగా పనిచేయలదని.. సభా వ్యవహారాలు అనుభవం లేకపోవచ్చన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి సీనియర్ అని.. గతంలో శాసనసభ వ్యవహారాలు నిర్వహించారన్నారు. తాము చర్చలో పాల్గొంటామని.. బ్రహ్మాండంగా అభిప్రాయం చెబుతామన్నారు. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ఊడాలన్నారు. తాము సిన్సియర్‌గా చెబుతున్నామని తమ పార్టీ తరఫున సీఎం, శ్రీధర్‌బాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ స్వాగతిస్తున్నామని.. మద్దతిస్తామన్నారు.అయితే, దీనికి స్పందించిన సీఎం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని.. అంతకంటే దారుణమంటూ అసందర్భ వ్యాఖ్యలు చేశారు. తాను జిల్లా పరిషత్, శాసన మండలి, శాసన సభ్యుడిగా, ఎంపీగా పని చేసిన.. ఇవాళ సీఎంగా పని చేస్తున్నానని.. స్వయంకృషి, కష్టపడి తెలుసుకొని అవగాహన కల్పించుకొని సభలోకి వచ్చాం. అయ్య, తాతపేరు చెప్పుకొని రాలేదన్నారు. సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. ఓపిక లేక రన్నింగ్ కామెంట్రీ అవసరమా? అని ప్రశ్నించారు. తాను కూడా పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి పదవి కొట్టేసినవ్ అనొచ్చు.. మాట్లాడడం తాను కూడా మాట్లాడుతానన్నారు. అయ్యల పేర్లు చెప్పి పదవులు అంటే రాహుల్ గాంధీని అంటున్నడా? రాజీవ్ గాంధీని అంటున్నడా ? అనేది నాకు తెలియదన్నారు. అయ్యల పేర్లు, మేనేజ్‌మెంట్ కోటా అని సభా నాయకుడు మాట్లాడొచ్చా? అంటూ నిలదీశారు. స్పీకర్ తమ హక్కులను కాపాడాలన్నారు. వారు మాట్లాడినప్పుడు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉందన్నారు.తాము ఇవాళ మేం స్పష్టంగా చెబుతున్నామని.. గవర్నమెంట్ ఏదైతే చర్చ ప్రారంభించిందో.. ఆ చర్చను స్వాగతిస్తున్నామన్నారు. వందశాతం సమర్థిస్తున్నాం అని చెబుతున్నామని.. ఈ బిజినెస్‌లో తీర్మానం అని ఇచ్చారని గుర్తు చేశారు. సబ్జెక్ట్‌పై చర్చ ఉంటే.. చర్చకు స్టేట్‌మెంట్ ఇవ్వాలని.. అప్పుడే సభ్యులు సిద్ధమవుతారన్నారు. మేం అధికార, ప్రతిపక్షంలో ఉన్నా ఏ పక్షంలో ఉన్నా మేం తెలంగాణ ప్రజల పక్షంమని.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎందుకు సమర్థిస్తున్నాం. స్వాగతిస్తున్నాం అంటే.. తప్పకుండా విశాల ప్రయోజనాలు దృష్ట్యా మాత్రమేనన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని.. కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగింది కాబట్టి.. ప్రభుత్వం చర్చను పెట్టిందో సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెబుతున్నామన్నారు.

# మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ

**లోతైన విచారణ తర్వాత ఇడికి సిఫార్స్**

**మద్య నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు**

**సొంత బ్రాండ్లతో వైకాపా నేతల దోపిడీ**

**అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల**

**నేరస్థుల పాలనతో పాలన భ్రష్టు పట్టిందన్న సిఎం చంద్రబాబు**



అమరావతి,జూలై24(ఆర్ఎన్ఎ):
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకీ సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేం దుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి'అని చంద్రబాబు సూచించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్‌శాఖలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున బుధవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఎక్సైజ్‌శాఖపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లలో చూశామని అన్నారు. కొంతమంది అవసరాలకు తప్పుచేస్తారు. కొంతమంది అత్యాశతో చేస్తారు. కొంతమంది డబ్బుల ఉన్మాదంతో తప్పు చేస్తారని, దీనివల్లే వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలని అన్నారు. పరిపాలన ప్రజల కోసం చేయాలని , సంక్షేమం, అభివృద్ధి బేరీజు వేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని హామీ ఇస్తునే విక్రయాలను విపరీతంగా పెంచారని ఆరోపించారు. క్వాలిటీ లేని మద్యం విక్రయించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. 64 శాతం నేరాల శాతం పెరిగిందన్నారు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని , లోకల్ బ్రాండ్ల కంపెనీలు విపరీతంగా పెంచారని ఆరోపించారు.

## కేసీఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష సిద్ధం

అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. బీఆర్ఎస్ తరపున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించ లేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టాలని రాహుల్ గాంధీని కోరారు. మద్దతు ధర కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని వారికి కాంగ్రెస్ అగ్రనేత హామీ ఇచ్చారు. అదేవిధంగా, తమ డిమాండ్ల సాధన కోసం ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు రైతు నేతలు ప్రకటించారు. ఆ రోజు కొత్త క్రిమినల్ చట్టాల ప్రతులను దగ్ధం చేయనున్నట్టు తెలిపారు. ఆగస్ట్ 31న 'ఢిల్లీ ఛలో' మార్చ్ 200 రోజులు పూర్తి చేసుకుంటుందన్నారు. ఆ రోజున పంజాబ్, హర్యానా సరి హద్దులోని ఖనౌరి, శంభు, తదితర ప్రాంతాలకు ప్రజలు చేరుకోవాలని సం యుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మర్చా నేతలు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. అయితే రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. రైతు నేతలను తామే ఆహ్వానించామని, అయితే వారిని పార్లమెంట్‌కు అనుమతించలేదని చెప్పారు. బహుశా వారు రైతులు కావడమే అందుకు కారణం కావచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ పద్దు

**- ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క**

జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధ వారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభి ,ప్రాయాలను వెల్లడించారు. బీఆర్ఎస్ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

## వైసిపికి మాజీ ఎమ్మెల్యే షాక్

**రాజీనామా చేసిన కిలారి రోశయ్య**



గుంటూరు,జూలై24 (ప్రజా మంటలు):
గుంటూరు జిల్లాలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. గుంటూరులో తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వైసిపిపై రోశయ్య తీవ్ర విమర్శలు చేశారు.వైసిపి కొందరు వ్యక్తుల చేతుల్లోనే నడుస్తోంది. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉండదు. ఉమ్మారెడ్డి అనుభవాన్ని వినియోగించుకోలేదు. మండలిలో ప్రతిపక్ష నేత విషయంలో కనీసం చర్చించలేదు. మండలిలో చైర్మన్ అన్నారు.. ప్రతిపక్ష నేతగా కూడాఉమ్మారెడ్డికి అవకాశం ఇవ్వలేదు. గుంటూరు నుంచి ఎంపీ అభ్యర్థిగా నన్ను నిలబెట్టారు. కొందరు మానసికంగా కుంగదీశారు. ఎన్నికల తర్వాత కూడా వారి ఇష్టాలతోనే పార్టీని నడుపుతున్నారు. వైసిపిలో నేను కొనసాగలేను అని రోశయ్య స్పష్టం చేశారు.

## తల్లికి వందనం అందరికి వర్తింపు

**ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**



అమరావతి,జూలై24 (ప్రజా మంటలు):
ప్రభుత్వ-ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపచేస్తామని ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. బుధవారం జరిగిన శాసనమండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలిచ్చారు. 'తల్లికి వందనం' పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం' ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో 72 వేల మంది విద్యార్థులు తగ్గారని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని మంచి విద్యా విధానాలపై అధ్యయనం చేస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాశాఖలో మంచి విధానాలను అమలు చేస్తామని లోకేశ్ వివరించారు.

# మహిళల ఆర్థిక సామజిక అభివృద్ధి లక్ష్యముగా మహిళా శక్తి పథకము

## మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి



జగిత్యాల జులై 24 (ప్రజామంటలు): మున్సిపల్ సమావేశ మందిరం యందు మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మహిళా సంఘ సభ్యులతో మహిళా శక్తి కార్యక్రమముపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భముగా మాట్లాడుతూ. ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని అన్నారు. మహిళా క్యాంటీన్ లతో పాటు స్త్రీనిధి లింకేజ్, బ్యాంకులింకేజ్ ల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థకంగా ఎదిగేందుకు రుణసదు పాయం కల్పిస్తామన్నారు. రాబోయే సం,,లో ఒక 11 కోట్ల రుణ సదుపాయము కల్పించాలని, ఇట్టివి వ్యాపారాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని, మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని, సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని, వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించాలని, ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి 2 లక్షల భీమా సౌకర్యం (స్త్రీనిధి), ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాదవశాత్తు భీమా 10 లక్షలు, వ్యాపారమునకు సంబంధించి నైపుణ్యాలను, మార్కెటింగ్, బ్రాండింగ్ డెవలప్ చేయుట, అమ్మ ఆదర్శ స్కూల్ లలో వి.ఓ ప్రెసిడెంట్ ద్వారా స్కూల్ బిల్డింగ్ రిపేర్లు చేయించడం, మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేయించడం, స్కూల్ యూనిఫామ్స్ మరియు అంగన్వాడి పిల్లల యూనిఫామ్స్ ,ఇతర ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల యూనిఫామ్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల యూని ఫామ్స్ ను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించడం, డ్వాక్రా బజార్లు ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, మీసేవా సెంటర్లు (బ్యాంకింగ్ జనరల్ లావాదేవీలు, ఎస్ హెచ్ జి ల ఆర్థిక లావాదేవీలు), జిల్లా కు ఒక క్యాంటీన్ (ప్రభుత్వ ఆసుపత్రి ) మహిళలచే నిర్వహించేల చేయడం, ఫుడ్ సెక్టార్/ నాన్ ఫాం సెక్టార్ లో మహిళలను మహిళా శక్తి పరిధిలోకి తీసుకురావాలని, సర్వీస్ సెక్టార్ లలో బ్యాంకు మిత్ర, పశుమిత్ర, కృషి మిత్ర లను గుర్తించి శిక్షణ ఇచ్చి సంబంధిత రంగాలను నిర్వహించేలా చేయడం వంటివి చేపట్టాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో జెడ్.పి. సి.ఈ.ఓ రఘువరన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మెప్మా ఎ.ఓ శ్రీనివాస్ గౌడ్, డి.యం.సి సునీత, టి.యం.సి రజిత, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు తదిపతరులు పాల్గొన్నారు.

# ఆదాయా పెరిగినా అభివృద్ధి శూన్యం

## బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ,జూలై24 (ప్రజా మంటలు): కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే– యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి దారులను సంతృప్తపరిచే చర్యే తప్ప– దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకు పోతోంది. 2022 బడ్జెట్తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవ టానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుదుపు ప్రకటన చేశారు కానీ, ఈ బడ్జెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జగిత్యాల జులై 24 (ప్రజామంటలు):



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి,కార్యాలయం ఆవరణలో చెట్లను నాటి అనంతరం పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విదేశాలకు దీటుగా ఎన్నో ఐటీ పరిశ్రమలను తెలంగాణ రాష్ట్రానికి నెలకొల్పడానికి విశేషంగా కృషి చేయడమే కాకుండా విదేశాలలో సైతం ఎన్నో దిగ్గజ ఐటి పరిశ్రమల సమావేశాల్లో హాజరై ఎప్పటికప్పుడు ఐటి పరిశ్రమల స్థాపన లక్ష్యంగా దూసుకుపోతూ నేడు తెలంగాణ రాష్ట్రం ఐటి రంగంలో ప్రపంచంలో విదేశాలతో పోటీపడే వి విశేషంగా కృషి చేసిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని అన్నారు. కేటీఆర్ ఔనత్యం, వ్యక్తిత్వం, పోరాటపటిమ పరిపాలన విధానం నేటి యువత, నాయకులకు ఆదర్శం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత ప్రభుత్వ పాలనలో అనేక విదేశీ కంపెనీలను ఆకర్షించి తెలంగాణలో పెట్టుబడులు పెట్టించి తెలంగాణ రాష్ట్ర యువతకు లక్షల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కేటీఆర్ దేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల మాజీ జెడ్పీటీసీ మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, వైస్ చైర్మన్ ఆసిఫ్,కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివకేసరి బాబు, బిఆర్ఎస్ పార్టీ రూరల్ మండల ప్రధానకార్యదర్శి ఆనంద్ రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు పట్టణ ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, యువజన నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనం మధ్యలో జన హృదయనేత జన్నపురెడ్డి జన్మదిన వేడుకలు

**పుట్టిన రోజు సందర్భంగా కొత్తకొండ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జెఎస్ఆర్**
**డోలు వాయిద్యాలతో స్వాగతం పలిసిన ఆలయ అర్చకులు**
**నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యాయతకి ప్రత్యేక కృతజ్ఞతలు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి**



భీమదేవరపల్లి జూలై 24 (ప్రజామంటలు) : ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు డోలు, సన్నాయి వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టిన రోజు స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా వుందని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యాయతకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, వేలేరు మండల అధ్యక్షులు రాజు, మధుకర్, వినోద్, కవిత, వీరన్న, సదానందం, రమేశ్, కుమార్, రాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ కట్టడాలపై గ్రామంలో జోరుగా చర్చ

వేలేరు జూలై 24 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీలో అక్రమంగా కట్టడాలపై పత్రికల్లో వచ్చిన వార్తలు. అప్పనంగా ప్రభుత్వ భూమి "కబ్జా"కు గురవుతోంది. రెవెన్యూ అధికారులు సైతం చోద్యం చూస్తున్నట్లు సమాచారం. ఇదంతా ఎమ్మార్వో కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలేరు మండల పరిధిలో ఉన్న పోచమ్మ కాలనీ సర్వేనెంబర్ 1830/ఏ, 1831/ఇ లో ప్రభుత్వ భూమి ఇందిరమ్మ పథకం కింద 2005 – 2006లో జీవో నెంబర్ 75, 76 ప్రకారం కొంతమందికి ఇంటి స్థలాలు ఇచ్చారు. అయితే ఇంకా కొన్ని ఇంటి స్థలాలు ఖాళీగా ఉండడంతో ఎటువంటి పరిమిషన్ లేకుండా అక్రమంగా ఇండ్లు కడుతున్నారనే గమనార్హం. కొంతమంది ప్రభుత్వ భూమిలో కట్టుకున్నోడిదే ఇల్లు అని పెద్ద మనుషుల అండదండలతో ఇల్లు నిర్మిస్తున్నారనే బహిరంగ రహస్యమే. ఇంత జరుగుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం గ్రామపంచాయతీ కార్యదర్శి రవి ని వివరణ కోరగా గతంలో నోటీసులు ఇచ్చామని ఇప్పుడు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఇప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనమతిలేని కట్టడాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ల్యాండిటైటిలింగ్ యాక్ట్ను రద్దు

## ఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం

## మంచిచెడులపై చర్చించిన సభ



అమరావతి,జూలై24 (ప్రజా మంటలు): వైసీపీ తీసుకొచ్చిన ల్యాండిటైటిలింగ్ యాక్ట్ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ రద్దు ప్రతిపాదనను రెవెన్యూపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలోప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన మంత్రి... భూమితో ప్రజలకు ఉండే అనుబంధాన్ని దూరం చేసేందుకు నియంత తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఐదేళ్లుగా చేసిన ఎన్నో ప్రభుత్వ భూములు దోచుకున్న వైసీపీ నేతలు, తర్వాత అధికారంలోకి వస్తే ప్రైవేటు భూములుకూడా లాక్కునేందుకు ఈ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు మాట్లాడిన సీఎం చంద్రబాబు' ఇది భయంకరమైన చట్టం. ఏమాత్రం ఆలోచించకుండా చట్టాన్ని తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే.. పౌరుల ఆస్తి హక్కులు మింగేసే వాళ్లు. ఇప్పటికే చాలా వరకు భూ వివాదాలు పెరిగిపోయాయి. నేను కుప్పంలో ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఐదేళ్లలో అంతటి దారుణాలు చేశారు. 22ఏ ప్రకారం ఎవరిదైనా భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేస్తారు. తర్వాత సెటిల్ మెంట్ చేస్తారు. ఒక వేళ భూ యజమానులు వీళ్ల ఒప్పందాలకు అంగీకరిస్తే దాన్ని ప్రైవేటు భూములుగా మార్చేస్తారు. సెంటిమెంట్గా వస్తున్న భూములకు పట్టాదారు పాస్పుస్తకాలు ఇస్తారు. అలాంటి భూములపై సీఎం ఫొటో వేయడం దుర్మార్గం. ప్రజల్లో ఆవేశం ఉన్నా ఏం చేయలేకపోయారు. భూ సర్వేపేరుతో డబ్బులు ఖర్చు పెట్టి వివాదాలు పెంచారు. వీటన్నింటిపై పూర్తిగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటాం అన్నారు. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై నిరసన తెలియజేస్తే కనీసం పునరాలోచిస్తామన్న మాట కూడా మాట్లాడలేదు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తులు లాగేసే పరిస్థితి ఉంది. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 37 నిషేధిస్తుంది. అంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది వెళ్లగలుగుతారు. ఈ కొత్త చట్టం ప్రకారం ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్గా నియమించుకోవచ్చు. అంటే వాళ్ల గుమస్తాలను ఇందులో పెడితే ప్రజల జాతకాలు రాస్తారు. ఎవరైనా ఈ భూమి నాది అని పెడితే ట్రెబ్యునల్కు వెళ్లిపోతుంది వివాదం. అంటే వివాదాలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు లాగేయడానికి చేసిన ప్రయత్నం చేసిదన్నారు. ఈ చట్టంలో ఉన్న చెప్పిన కొన్ని సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512 ను రహస్యంగా దాచి పెట్టారు. అందుకే నేను పవన్ అన్ని సభల్లో చెప్పాం. ప్రజలు నమ్మారు. ఈచట్టం అమల్లోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదనే ప్రజలు నమ్మారు. విదేశాల్లో ఉన్న వారి భూములు ఇక్కడ ఉన్నాయి. వాళ్ల రికార్డులు చెక్ చేసుకోకపోతే... వారి భూములు కూడా ప్రభుత్వ భూమలుగా మారిపోతాయి. అందుకే మేము ఇచ్చిన హామీ మేరకు మొదటి ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాం. ఇప్పుడు సభల్లో ఆమోదించుకున్నాం. ' అని చంద్రబాబు సభలో తెలియజేశారు.

# బిఆర్ఎస్ ఎంపిలు బిజెపిలో చేరడం ఖాయమేనా?

## మరోమారు ఊపందుకున్న ప్రచారం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్లో చేరిపోయారు. వీరిపై స్పీకర్కు, గవర్నర్కు ఫిర్యాదు చేసినా లాభం కనిపించడం లేదు. గతంలో టిఆర్ఎస్ చేసిన పనినే ఇప్పుడుఉ కాంగ్రెస్ చేస్తోంది. గతంలో మల్లు భట్టి విక్రమార్కకు విపక్షహోదా లేకుండా చేసి, కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇదే నీతిని ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఈ క్రమంలో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో తగులుతున్న షాక్లతో కారు పార్టీ కోలుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్లోకి ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలు జంప్ అవ్వగా.. మరికొందరు క్యూలో ఉన్నారు. ఇక ఒకేసారి ఇంతమంది ఎమ్మెల్సీలు కారు దిగిపోవడం బీఆర్ఎస్కు ఊహించని పరిణామం. ఇవన్నీ ఒకఎత్తయితే.. మరి కొందరు ఎమ్మెల్యేలు ఒకట్రెండు రోజుల్లో గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతారని సమాచారం. పార్టీని ఏదో ఒకటి చేసి గాడిన పెట్టాలని అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనుకున్న ప్రతిసారీ వరుస ఎదురుదెబ్బలే తగులుతుండటం గమనార్హం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకునే పనిలో ఉంటే అటు కేంద్రంలోని బీజేపీ కూడా ఇదే పనిలో పడింది. రాజ్యసభలో బిజెపికి పెద్దగా బలం లేదు. ఈ క్రమంలో లోక్సభ ఎంపీలు లేకపోవడంతో ఉన్న రాజ్యసభ సభ్యులను చేర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో బీజేపీలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం చేయడానికి రంగం సిద్ధమైందని తెలియవచ్చింది. కమలం గూటికి నలుగురు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు చేరుతున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ విలీన పక్రియ ఉంటుందని అంటున్నారు. లోక్సభలో బిఆర్ఎస్కు ఒక్కటంటే ఒక్క స్థానం కూడా లేదు. విలీనంపై ఢిల్లీలో బీజేపీ పెద్దలతో బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు ఇటీవల ఒప్పందం చేసుకున్నట్లు బీఆర్ఎస్లో చర్చ జరుగు తోంది. ఒకట్రెండు రోజుల్లో విలీనం జరుగుతుందని సమాచారం. ఈ విలీనం తర్వాత ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో పార్థసారథి రెడ్డి, దామోదర్రావు, సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు ఎంపీలుగా ఉన్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి కేవలం ఇద్దరు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్లు మాత్రమే రాజ్యసభ ఎంపీలుగా ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ ఎంపీలును చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నట్లు ముందే పసిగట్టిన బీఆర్ఎస్.. తమ ఎంపీలను కాంగ్రెస్లో చేరకుండా హైకమాండ్ ఎత్తుగడ వేసిందని తెలుస్తోంది. ఇదే జరిగితే బీఆర్ఎస్ బలం పార్లమెంటులో జీరో కానుంది. అయితే ఎంపిలను కాంగ్రెస్లోకి వెళ్లకుండా బిజెపిలోకి పంపడం ద్వారా రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలో ప్రాతినిధ్యం లేకపోయినా ఫర్వాలేదన్న ఆలోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. కవిత కేసును ముగించాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com